# ఒక వీరుడు మరణించాడు

(స్వర్గీయ శ్రీ సోమసుందర్‌కు వ్యాసనివాళి)



సంపాదకుడు

శశికాంత్ శాతకర్ణి

# విషయసూచిక

**సంపాదక వ్యాఖ్య :**


మూడుతరాల కవులు – ఒకే ఒక్క విమర్శకుడు – శశికాంత్ శాతకర్ణి 5

**సంపాదకీయాలు :**

1) అక్షర సూర్యుడు ఆవంత్స – విశాలాంధ్ర సంపాదకీయం 10

2) తానొక వజ్రాయుధం – ఈనాడు సంపాదకీయం 14

3) వజ్రాయుధం విశ్రమించింది – ఆంధ్రజ్యోతి సంపాదకీయం 17

4) అపూర్వ సాహిత్య యోధుడి ఆనవాలు – చినుకు సంపాదకీయం 20

5) అవిశ్రాంత అక్షర వజ్రాయుధ యోధుడు – సాహిత్య ప్రస్థానం సంపాదకీయం 22

**వ్యాసాలు :**

6) అభ్యుదయ సాహిత్య సమరాంగణంలో సవ్యసాచి – డా॥ చందు సుబ్బారావు 28

7) అభ్యుదయ సాహిత్యోద్యమ దీప్తి ఆవంత్స – పెనుగొండ లక్ష్మీనారాయణ 32

8) పొద్దుచాలని కవి, సరిహద్దులు లేని విమర్శకుడు
– డా॥ రాచపాళెం చంద్రశేఖరరెడ్డి 36

9) విప్లవగీతం సోమసుందర్ – సి. రాఘవాచారి 44

10) ఆరిన సాహిత్య కాపలా దీపం – డా॥ రెంటాల శ్రీవెంకటేశ్వరరావు 48

11) సామ్యవాద సోమసుందరుడు – సత్యాజీ 51

12) అక్షర హాలికుడు – నందూరి రాజగోపాల్ 55

13) సోమసుందర్‌కు శ్రద్ధాంజలి – పన్నాల సుబ్రహ్మణ్య భట్టు 60

14) జీవితాన్ని పండగ చేసుకున్న కవి – ఇంద్రప్రసాద్ 65

15) వక్తగా, సంభాషణా చతురుడిగా సో.సు. ప్రజ్ఞలు – శశికాంత్ శాతకర్ణి 70

16) ఎగిరిపోయిన కవిరాజహంస – డా॥ ఆలూరి విజయలక్ష్మి 74

17) వజ్రాయుధ కవితో ... – అవధానుల మణిబాబు 79

18) సోమసుందర్ జ్ఞాపకాలు – గొల్లపూడి మారుతీరావు 84

19) అభ్యుదయ సాహితీ యోధుడు – ప్రసాదవర్మ కామఋషి 87

**కవితలు :**

20) ఒకడు ఆవంత్స సోమన – రామతీర్థ 90

21) ఒక సృజనోత్సవాన్ని కలిశాను – బొల్లోజు బాబా 93

## సంపాదక వ్యాఖ్య :

# మూడు తరాల కవులు - ఒకే ఒక్క విమర్శకుడు

**శశికాంత్ శాతకర్ణి**

**సో**మసుందర్ ఒక నిరంతర సృజనోత్సవం. ఒక నిత్యసాహితీ చైతన్యం. ఈ కవిత్వ, పటుత్వ మహాత్మ్యానికి కారణాలు ఏమిటి, బీజాలు ఎక్కడ పడ్డాయో తెలియాలంటే సోమసుందర్ జన్మవృత్తాంతం తెలుసుకోవాలి. సోమసుందర్ తండ్రి గారు శ్రీ కాళ్లూరి సూర్యప్రకాశరావు శంఖవరం గ్రామ కరణంగా పనిచేసేవారు. భూతగాదాలే కాక తమ కుటుంబ తగాదాలు, సరిహద్దు తగాదాలు అన్నింటి పరిష్కారం కోసం అన్ని వర్గాల ప్రజలు ఆయన దగ్గరకే వచ్చేవారు. ఆయన చెప్పే పరిష్కారాన్ని తుది తీర్పుగా అందరూ గౌరవించేవారు. ఆ గ్రామ ప్రజలే కాక చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు కూడా సర్వతగాదాల పరిష్కారాల కోసం ఆయన దగ్గరకే వచ్చేవారు. ఆ విధంగా ఆయన ఆ తాలూకా అంతా ప్రఖ్యాతులయ్యారు. ఆయన గాంధీ భక్తుడు. చర్ఖా వడికేవారు. ఇంటిల్లపాది ఖద్దరే ధరించేవారు.

అల్లూరి సీతారామరాజు గెరిల్లా పోరాటంతో విజృంభిస్తున్న రోజులు అవి. ఆయన తన బృందంతో ఏ రోజు ఏ పోలీసుస్టేషన్ మీద దండెత్తుతాడో అని, ఎంత మంది పోలీసులు హతమవుతారోనని పోలీసులే కాదు బ్రిటిష్ ప్రభుత్వం కూడా గడగడలాడేది. ఆ ప్రాంత ప్రజలందరు సీతారామరాజు వీరోచిత పోరాటాలు గురించి కథలు కథలుగా చెప్పుకొనే వారు. ఆయనను దేవుడిగా ఆరాధించేవారు.

ఆరోజు 1923 మే 21వ తారీఖు, ఉదయం 9గం॥లయింది. 'ప్రకాశరావు' అనే పెద్దకేక సూర్యప్రకాశరావు గారి ఇంటి ముందు నుంచి ఇంటిలోకి వినపడింది. వెంటనే

ప్రకాశరావు వీధిలోకి వెళ్ళారు. ఎదురుగుండా అల్లూరి సీతారామరాజు. ఆయన కాషాయరంగు పంచెను మోకాళ్ళమీదకు కట్టుకునేవారు. మరీ పొట్టి, మరీ పొడుగు కాని మధ్యస్థమయిన విగ్రహం. కోటేరు వంటి ముక్కు, తీక్షణమైన చూపులు, చామనచాయ రంగు. ప్రకాశరావు కూడా ఆయన వీరోచిత పోరాటాల గురించి వినడమే కాని చూడడం అదే మొదటిసారి. ఆయన ఒక్కసారి విభ్రాంతికి లోనయ్యారు. “మేము 15 మందిమి వచ్చాము. అందరికీ భోజనం ఏర్పాట్లు చూడు” అంటూ సీతారామరాజు ఒక ఆదేశం ఇచ్చారు. సూర్యప్రకాశరావు వెంటనే తేరుకొని “లోపలకి దయచేయండి” అన్నారు. సీతారామరాజు వీధిలోకి వెళ్ళి దూరంగా నిలబడివున్న తన అనుచరులను రమ్మని పిలిచారు. అందరికి మంచి నీళ్ళు ఇచ్చి ప్రకాశరావు ఊళ్ళో పెద్దలందరికి కబురుపెట్టారు. ఇంటిలో వంటకి వసతికి అనువుగా ఉండదని ఎదురుగా గల పాఠశాల ఆవరణలోనికి వారిని తోడ్కొని వెళ్ళారు. ముందుగా ఒక పెద్ద బల్ల తీసుకువచ్చి ఒక చెట్టు కింద వేశారు. బల్లకు మధ్యగా అల్లూరిసీతారామరాజు బాసిమఠం వేసుకుని కూర్చున్నారు. కళ్ళు మూసుకున్నారు. తొందర తొందరగా వంట ఏర్పాట్లు చేశారు. గృహస్థులు అందరూ తమ చేతిలో అందుబాటులోగల పప్పులు, బియ్యం, వంట పాత్రలు తెచ్చారు. చుట్టు ప్రక్కల పంట పొలాలు నుంచి కూరగాయలు కోసితెచ్చారు. గాడి పొయ్యిలు తవ్వి వంట మొదలుపెట్టారు. వృద్ధులు, స్త్రీలు, పిల్లలు ఒకొక్కరే సీతారామరాజు బల్ల దగ్గరకు వెళ్ళి, ఆయన బల్ల కింద మట్టిని తాకి ప్రణమిల్లుతున్నారు.

‘పరిశుభ్రమైన’ కొబ్బరినూనె తెప్పించి, సీతారామరాజుకు ఒళ్ళు నలిపించి, అభ్యంగన స్నానం చేయించారు. సూర్యప్రకాశరావు తన దగ్గర సిద్ధంగా వున్న ఒక తెల్లటి ఖద్ధరు పంచె ఆయనచేత ధరింపచేశారు. తర్వాత భోజనాల వడ్డన జరిగింది. “నాచేతులతో నేనే వడ్డించాను. ఆయన భోజనం చేసి ఎన్ని రోజులు అయిందో, ఆవేళ చాలా సంతృప్తిగా భోజనం చేశారు.” అని మా తాతగారు చెప్పేవారు.

మా నాన్నగారి పెద్ద అన్నగారు కాళ్ళూరి వెంకటరామారావు గారు దేశభక్తి గేయాలు గొంతెత్తి పాడేవారు. ఆయనకి మా నాన్న గారికి తేడా 15 ఏళ్ళు పైనే. సోసు నాల్గవ ఏట భగత్‌సింగ్‌ను ఉరితీసారు. భగత్‌సింగ్‌మీద కూడా పాటలు రాసి రామారావు గారు పాడేవారు. ఊళ్ళో యువకులు అందరూ ఆయన పాటలు వినడానికి రాత్రి 8గం॥లకు వచ్చేవారు. 10గం॥ల దాకా గానాబజానా సాగేది. శిశువుగా సోమసుందర్ ఆ పాటలు వింటూ ఆయన ఒడిలో నిద్రపోయేవారు. ఉదయమే లేచి ఆ పాటలు అన్ని పాడేవారు.

# విప్లవగీతం సోమసుందర్

**సి. రాఘవాచారి**

**జా**తీయోద్యమం, కమ్యూనిస్టు ఉద్యమ ప్రభావంతో ఆవిర్భవించిన అభ్యుదయ రచయితల సంఘం ఉద్యమంలో ఆవంత్స సోమసుందర్‌ది శిఖరాయమైన స్థానం. తొమ్మిది పదుల అత్యంత ప్రయోజనకరమైన, ప్రజాహితమైన జీవన ప్రస్థానంలో ఉద్వేగ పరిచయ రచనలేకాక స్వయానా రాజకీయ కార్యాచరణలో పాల్గొన్న తొలితరం అభ్యుదయ రచయిత ఆయన. క్విట్ ఇండియా ఉద్యమంలో అడుగుపెట్టిన నాటి నుంచి విద్యార్థి, అరసం ఉద్యమ వేదికలపై ఆరు దశాబ్దాలకు పైగా జాజ్వల్యమానంగా జీవితాన్ని పండించుకున్న కళాయోధుడు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఆనాటి కవులను, కళాకారులను ఎంతో ప్రభావితం చేసింది. యూరప్‌లో స్పెయిన్‌లో అంతర్యుద్ధం నాటి విప్లవ ప్రభావం కూడా తెలుగునాట ఆరోజుల్లో ఎందరో యువకులను ఉద్యమంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొనేటట్లు చేసింది. నిరక్షరాస్యులైన గ్రామీణ పేదల నుంచి విద్యాధికులైన యూనివర్సిటీ విద్యార్థుల వరకూ, రైతులు, చేతివృత్తులవార్ని, ఇతర ప్రజా సమూహాలను ఉత్తేజపర్చిన మహోజ్వల చారిత్రాత్మక ఘట్టమది. అందులో పాల్గొన్న కవులు, కళాకారులు సమరశీల ప్రజాశ్రేణులతో మమేకమై తమ కలాలను గళాలను, విప్లవ స్ఫూర్తితో పోరాడుతున్న ప్రజలకు అంకితం చేసిన సన్నివేశాలు. అక్షరాలు ఆయుధాలుగా, పాటలు తూటాలుగా మాటలు ఈటెలుగా సరిపోయే కళారూపాలతో తెలుగు జీవనంలో గగుర్పొడిచే సందర్భమది. దాశరథి లాంటి వాళ్లు నిజాం నవాబు బందీఖానాల్లో నిర్బంధ కాండకు లోనవుతూనే అగ్నిధారలు కురిపించి రుద్రవీణలు వాయించిన సందర్భమది. అందుకు

సరితూగే చిరస్మరణీయమైన విప్లవగీతం సోమసుందర్ తానే రచించి ఉద్వేగభరితంగా పాడుతూ ప్రజలను ముఖ్యంగా యువకులను ప్రజా సమరోన్ముఖులను చేసిన 'ఖబడ్దార్ నైజాం పాదుషా షే' అన్న గీతం, దానితో పాటు సంకలనం చేసిన 'వజ్రాయుధం' అక్షరాలా పీడిత ప్రజల పోరాటంలో వజ్రాయుధంగానే తన కర్తవ్యం నిర్వహించింది.

బహుశా తెలంగాణ సాయుధ పోరాటం జరుగుతున్న రోజుల్లో దాశరథి, సుద్దాల హనుమంతరావు, యాదగిరి, తిరునగిరి రామాంజనేయులు వంటి పోరాట యోధులతో పాటు సోమసుందర్ పాత్ర కూడా చిరస్మరణీయమైనది. ఆయన కలం నుంచి జాలువారిన ఉత్తేజకరమైన గేయభాగాలు "ఒక వీరుడు మరణిస్తే వేలకొలది ప్రభవింతురు – ఒక నెత్తురు బొట్టులోన ప్రణయాగ్నులు ప్రజ్వరిల్లు"... ఆ మహత్తర పోరాటకాలానికే కాకుండా కొనసాగుతున్న విప్లవోద్యమాలకు స్ఫూర్తిదాయకమైనదిగా సర్వదా నిలిచిపోతుంది. అది విప్లవోద్యమాల ఉమ్మడి ఆస్తి. పీడిత భూముల విముక్తి కోసం ప్రాణాలర్పించిన అసంఖ్యాక అమరవీరుల అక్షర నివాళి. ఆ బాటలో పోరుబాటలో పురోగమించనున్న సందేశాత్మక శంఖారావం.

సాంప్రదాయక సాహిత్యంలో ఆధునిక యుగపు ధోరణులను , భావాలను ప్రభావాలను వ్యక్తీకరించిన సోమసుందర్ రచనలు విస్తృత పరిధి సంతరించుకున్నవి. తెలుగులో మహా భారతీయ సాహిత్యమే గాక ఇంతకు ముందు దశాబ్దాల్లో ప్రపంచాన్ని కదిలించి కుదిపివేసిన ఆంగ్ల కవులతో పాటు ప్రపంచ సాహిత్యం లోని అనేక విలువలను తన శతాధిక రచనల్లో సోమసుందర్ పొందుపరచిన విధానం అత్యంత ప్రశంసనీయం. తనకు ముందు తరం కాలపు కవులు, రచయితలనే కాకుండా అగామియుగపు ఆశాకిరణాలైన రచయితలు, కవులను ప్రోత్సాహించడంలో ఆయన తర్వాతనే మరొకరిని చెప్పుకోవాలి. పది పంక్తుల కవిత్వం ఏ యువకునిదైనా నచ్చితే దానికి 10 పేజీలు ప్రశంసా వ్యాఖ్యలు రాసి ప్రోత్సహించే తత్వం ఆయనది. పురిపండా అప్పలస్వామి, దేవులపల్లి కృష్ణశాస్త్రి, శ్రీశ్రీ, తిలక్, సినారె, నారాయణబాబు, ఆరుద్ర, కుందుర్తి , రెంటాల వంటి ప్రసిద్దుల జీవిత రచనా విశేషాలను మాత్రమే కాకుండా వర్ధమాన కవులు అందర్నీ తనకు అందుబాటులో ఉన్న పద్ధతుల్లో ప్రోత్సహించిన అరుదైన మంచి మనిషి. మంచి కవులందరూ మంచి మనుషులు కావాలన్న ఆకాంక్ష ఈయన విషయంలో సమన్వయం పొందింది.

# అక్షర హాలికుడు

**నండూరి రాజగోపాల్**

నిత్యం మరణిస్తూ బతుకుతున్న ఈ ప్రపంచంలోంచి నిత్యం జీవిస్తూ బతికే మరో ప్రపంచంలోకి కదిలే గమనంగా మృత్యువును అభివర్ణించిన ట్రయాన్ ఎడ్వర్డ్ మాట ఆవంత్స సోమసుందర్‌కి నూటికి నూరుశాతం వర్తిస్తుంది. బహుశా ఇప్పుడు మనం 92 ఏళ్ల జీవితంలో సుమారు డెబ్బై అయిదు సంవత్సరాల సుదీర్ఘ సాహిత్య, సామాజిక, సాంస్కృతిక ప్రయాణాన్ని గురించి మాట్లాడుకోవచ్చు. బహుశా ఇప్పుడు మనం ఎందరి గురించో రాసిన ఆ కలం గురించి మిగిలిపోయిన బోల్డు కబుర్లు పంచుకోవచ్చు. బహుశా ఇప్పుడు మనం మరణించే కొన్ని క్షణాల ముందువరకు అధ్యయనాన్ని కొనసాగించిన ఆ మహా చదువరి గురించి నలుగురితో చెప్పుకోవచ్చు. బహుశా ఇప్పుడు మనం ఆరుద్ర దగ్గరనుండి అవధానుల మణిబాబు వరకు తను బతికిన కాలం నాటి కలం సైనికుల వెన్నుతట్టిన సహృదయత గురించి సంభాషణ చేసుకోవచ్చు. బహుశా ఇప్పుడైనా మనం శ్రీశ్రీపై ఆయన చేసిన దాడిని గురించి మర్చిపోవచ్చు. బహుశా ఇప్పుడైనా మనం శ్రీరంగం నారాయణ బాబును వెలికితీసిన ఆయనలోని కవి సృజనను అంచనావేయవచ్చు. ఇప్పుడు మనం అందరూ వదిలేసిన ఆవంత్స సోమసుందర్‌ని, మానవ మహోదయం వైపు పరిగెత్తిన ఆయన మనోరథాన్ని, సాహిత్యంలో అన్ని ప్రక్రియలను సృజించి వందకు పైగా గ్రంథాలను అందించిన సునిశిత మేధో విశ్లేషణని అంచనావేయచ్చు. ఇప్పుడయినా మనం ఆ విద్వాంసుడి గురించి మనసారా తలచుకోవచ్చు.

డబ్బైల తర్వాత పుట్టి, తొంభైల చివరలో సాహిత్య క్షేత్రంలో కళ్లు తెరవడం ప్రారంభించిన మా తరానికి సోమసుందర్ 'వజ్రాయుధ' కవిగా మాత్రమే తెలుసు. ఆ

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Oka+Veerudu+Maraninchadu**

* * *